**విశ్వసేన వాయిస్, దిన పత్రిక**

లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల, నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నంబర్:

**9440701703**



అను దినం - జనం వాయిస్

https://www.viswasenavoice.com

# విశ్వసేన వాయిస్

VISWASENA VOICE TELUGU DAILY

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 30 | సోమవారం 30 - 06 - 2025 | ఎడిటర్ : ఎం రవీందర్ | సెల్ : 9440701703 | పేజీలు : 03 | వెల : 04


# జులై 8న పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

## పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు వెంకటేష్




**విశ్వసేన వాయిస్, జూన్ 29, ఖమ్మం:** విద్య యొక్క పాత్ర సమాజ మార్పుకు చాలా ముఖ్యమైనది. ఇది వ్యక్తులను జ్ఞానాన్ని, నైపుణ్యాలనూ మరియు విలువలతో సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి అందించాల్సిన విద్యను పాలకుల నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు వెంకటేష్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ అధ్యక్షతన సిపిఎంఎల్ మాస్ లైన్ రామ్ నర్సయ్య విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో బలమైన మార్పులు వస్తాయని తెలంగాణ సమాజం ఆశించింది. కానీ ఆ స్థాయిలోనే గత పాలకుల మాటలు కోటలు దాటాయి తప్పా? కానీ ఆచరణ గడప దాటలేదనీ వారి నిర్లక్ష్యం మూలంగా, పాలన మారితే, విద్యా వ్యవస్థ మారడానికి ఒక మేరకు అవకాశం ఉంటుందని తెలంగాణ సమాజం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు లు




రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ 8,000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200వందల కోట్లు విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థులు విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నటువంటి యూనివర్సిటీ సమస్యను కనీసం అసెంబ్లీలో గాని క్యాబినెట్ సమావేశంలో కానీ మాట్లాడకపోవడం జిల్లా ప్రజానీకాన్ని నిర్లక్ష్యం వహించడమేనన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఇంకా జిల్లాలో జె ఎన్ టి యు సబ్ క్యాంపస్, మెడికల్ కాలేజీ నిర్మాణంలో నిర్వీర్యం అవుతున్న పరిస్థితి ఉన్న జిల్లా మంత్రులు స్పందించి క పోవడం పై అసెంబ్లీ సాక్షి గా గలామెత్తి ముగ్గురు మినిస్టర్స్ ప్రశ్నించలన్నారు. శాస్త్రీయ విద్యనే ధ్యేయంగా, అందరికీ సమానమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి ఎస్ యు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో నూతన ఒరవడితో ముందుకు సాగడానికి జులై 8నా ఖమ్మం జిల్లా కేంద్రంగా పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ నిర్వహించబోతున్న కావున విద్యావంతులు ,సామాజిక వాదులు, విద్యార్థులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు వినయ్, పృథ్వి, సందీప్, ప్రసాద్, అశోక్, స్టాలిన్, నరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్




**విశ్వ సేన వాయిస్, జూన్ 29, తిరుమలాయపాలెం:** జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో పార్టీ సీనియర్ నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు అధ్యక్షుడు జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నెలకు కనీస పెన్షన్ రూ 9000 ఇవ్వాలని, కార్మిక వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, పెరుగుతున్న అధిక ధరలను నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపివేయాలని, విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తదితర 18 రకాల డిమాండ్స్ తో ఈ సమ్మె జరుగుతుంది అని ఈ సమ్మె జయప్రదానికి కార్యకర్తలు శక్తివంతం లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమ్మె గ్రామీణ సమ్మెగా పిలుపునిస్తున్నట్లు, అన్ని గ్రామాల్లో సమ్మె విజయవంతం కావాలని ఆయన అన్నారు. ప్రతి కార్మికుడు కార్మికురాలు ఈ సమ్మె జయప్రదంలో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని, ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదని అని అన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఆందోళన నిర్వహించి నిజమైన అర్హులకు ఇల్లు వచ్చే విధంగా ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ మండల కమిటీ సమావేశంలో వేగినాటి మంగతాయారు, వర్షపొంగు వీరన్న, గురువులు, కోడి లింగయ్య, యశోద, లింగస్వామి, కొమ్ము నాగేశ్వరరావు, సైదులు, రాజశేఖర్, బాబు, ప్రసాద్, గాదె వరుణ్, ఉమేష్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్ వి రాకేష్




విశ్వసేన వాయిస్, జూన్ 29, ఖమ్మం: ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ జూన్ 28న ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కౌన్సిల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరిచేత సంఘం కార్యదర్శి వి అజయ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ ప్రేమ్ సింగ్ రాంక్య తండా రఘునాధపాలెం మండలం, ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ కామేపల్లి మండలం, ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణి కృష్ణ, ఖమ్మం బల్లేపల్లి, సంగం అరుణ్ కుమార్ సత్తుపల్లి మండలం,సహాయ కార్యదర్శులు జిక్కుల భరత్ ఖమ్మం బల్లేపల్లి, రాపోలు కృష్ణ ఎల్లన్న నగర్ కొణిజర్ల మండలం, కోశాధికారి తోట రమేష్ కాశిరాజుగూడెం రూరల్ మండలం సభ్యులుగా ఇస్లావత్ రమేష్ రాంక్య తండా రఘునాథపాలెం మండలం, మక్కా రవీందర్, గోడ్డెటి అశోక్ ఖమ్మం నగరం, మామిడాల వెంకటేష్ పోలిశెట్టి గూడెం, మాలాది వెంకటేష్ కాశిరాజు గూడెం, మాలాది చిన్న ఉపేందర్ కాశిరాజు గూడెం రూరల్ మండలం, కొత్త రమేష్ పొన్నెకల్ ఖమ్మం రూరల్ మండలం, పరికపల్లి మధు తిరుమలాయపాలెం మండలం నుండి ఎన్నికైనారు. జూలై 27న హైదరాబాద్ లో జరిగే పి వై ఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమసింగ్, ఎన్ వి రాకేష్ పిలుపు నిచ్చారు. ఈ కౌన్సిల్ లో యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రైవేట్,కార్పొరేట్ హాస్పటల్లో అధిక ఫీజులను అరికట్టాలని ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలుపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని, యువకులకు గ్రంధాలయాలను నెలకొల్పాలని యువజనుల సమస్యలపై భవిష్యత్ ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.




## పుల్లూరు కుటుంబాన్ని పరామర్శించిన కొండా బాల కరుణాకర్



విశ్వసేన వాయిస్, జూన్ 29, తిరుమలాయపాలెం: పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామానికి చెందిన పుల్లూరు మల్సూరు కుమారుడైన అజయ్ ఖమ్మం వరంగల్ క్రాస్ రోడ్ లో మోటర్ సైకిల్ ప్రమాదంలో మరణించిన విషయం తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి పార్టీ అండగా వుంటుందని చెప్పిన తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, కాంగ్రేసు పార్టీ నాయకులు పోట్లకిరణ్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మల్లెంపాటి అప్పారావు, తెలుగుదేశం గ్రామశాఖ అధ్యక్షులు మద్దెల లక్ష్మయ్య, వల్లపిన్ని మోహన్ రావు, గాదరిబాబు, దడిదలరమేష్, గాదరి వెంకన్న పోట్లనాగేశ్వరరావు తదితరులు పాల్గన్నారు.

## పి వై ఎల్ జిల్లా కమిటీకి ఎన్నికైన పరికపల్లి మధు



విశ్వసేన వాయిస్, జూన్ 29, తిరుమలాయపాలెం: ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ జూన్ 28న ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కౌన్సిల్ లో నూతన జిల్లా సభ్యుడిగా పరికపల్లి మధు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం నుండి ఎన్నుకున్నారని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్ ఎన్ వి రాకేష్ అన్నారు. జూలై 27న హైదరాబాద్ లో జరిగే పి వై ఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని సంఘం కొత్తగా ఎన్నికైన కార్యవర్గం పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్ లో యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పటల్ లో అధిక ఫీజులను అరికట్టాలని ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలుపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని, యువకులకు గ్రంధాలయాలను నెలకొల్పాలని, యువజనుల సమస్యలపై భవిష్యత్ ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.

# కాకరకాయ గ్రామం నుండి ఇసుకవాగు డొంక ద్వారా పిఖ్యా తండా కు 15 లక్షల నిధులు మంజూరు



విశ్వాసేన వాయిస్, జూన్ 29, తిరుమలాయపాలెం: శ్రీనివాస్ ఆదివారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో గౌరవ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా మూడు కోట్ల 15 లక్షల నిధులతో మంజూరైన కాకరవాయి గ్రామం నుండి వయా ఇసుక వాగు డొంక ద్వారా పీక్యాతండకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ చావా రామకృష్ణ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తుల రవికుమార్ మరియు కాకరవాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఆ ప్రాంత రైతాంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# బీసీ రాజ్యాధికార సాధనే ధ్యేయం

## బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్



**విశ్వసేన వాయిస్, జూన్ 29, ఖమ్మం:** మా సోదరులు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కలుపుకొని గ్రామమే రాజకీయ యూనిట్ గా చేసి బీసీ రాజ్యాధికార సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ అన్నారు. ఆదివారం ఖమ్మంలో మీడియా మిత్రులతో ఏర్పాటు చేసిన చిట్ చాట్ కార్యక్రమంలో దాసు సురేష్ పాల్గొని మాట్లాడుతూ గత 78 సంవత్సరాలుగా బీసీలకు అనేక రకాలుగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 18 శాతానికి కుదించి బీసీలకు వ్యతిరేకంగా పయనించడం వల్లనే గద్దెదించడం జరిగిందన్నారు. బీసీలు కాంగ్రెస్తో ప్రయాణించడం వల్లనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరుగుతున్నా, ఆ సామాజిక న్యాయం తెలంగాణలో లేకపోవడం బాధాకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానంచేసి నామినేటెడ్ పదవుల్లో మాత్రం సీఎం సామాజిక వర్గానికి వర్తింపజేయటం అన్యాయమన్నారు. స్థానిక సంస్థల లో రిజర్వేషన్లు వస్తాయనుకుంటే దానిని తాత్సారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బీసీ స్థానిక సంస్థల రిజర్వేషన్ల మీద స్పష్టత ఇవ్వలేక పోయిందన్నారు. అసెంబ్లీలో పాసైన అయిన 42 శాతం బిసి రిజర్వేషన్ ఆమోద బిల్లును గవర్నర్ కు పంపారు కానీ రాష్ట్రపతి ఎప్పుడు ఆమోదించాలని ప్రశ్నించారు. 1992లో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తో సంప్రదించి 92వ రాజ్యాంగ సవరణ చేసి 69శాతం రిజర్వేషన్లను పెంచి అమలు చేయించుకున్నారని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు మాని బీసీ రిజర్వేషన్ లు పెంపుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా వికారాబాద్ నందు 4 నియోజకవర్గాలకు గాను కనీసం ఒక స్థానం కూడా బీసీలకు దక్కకపోవడం, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు గాను కనీసం ఒక్క స్థానము కూడా బీసీలకు దక్కక పోవడం బీసీలపై కొనసాగుతున్న తీవ్ర వివక్షకు ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. గ్రామస్థాయిలో బీసీలు ఐక్యమైతే రాజ్యాధికారం నల్లేరుపై నడకే నని సురేష్ తెలిపారు. జిల్లా బీసీ ముఖ్య నాయకుల సమక్షంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని తద్వారా ప్రతి గ్రామాన్ని ఒక రాజకీయ యూనిట్ గా ఏర్పాటు చేసుకొని పూర్తిస్థాయి కమిటీలను మండల, నియోజకవర్గ, జిల్లా వ్యాప్తంగా బీసీ ఐక్య వేదికలు ఏర్పాటుచేసి రాజ్యాధికారమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పెళ్లూరి విజయ్ కుమార్, ఉరుకొండ సైదులు, పీట్ల స్వర్ణ కుమార్, నక్క అజయ్, అయితగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన పి.వి.రమణ మూర్తికి పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ఘన సన్మానం



**విశ్వసేన వాయిస్, జూన్ 29, ఖమ్మం:** పెవిలియన్ గ్రౌండ్ లో నిత్య నడక సీనియర్ సాధకులైన పెరుమాళ్ళ వెంకట రమణ మూర్తి కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల నందు పనిచేసి జూన్ 30వ తేదీన పదవీ విరమణ చెందుతున్న సందర్భంగా ఈరోజు ఆదివారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో పి.వి. రమణ మూర్తి పదవీ విరమణ వేడుకను నడక సాధకులు.మరియు కమిటీ ,వారి బాల్య స్నేహితులు, సన్నిహితులు కలసి ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రామనాధం, రాకమ్ శ్యాం బాబు మాట్లాడుతూ పి.వి. రమణ మూర్తి శ్రీమతి భాగ్య లక్ష్మిల ను శాలువాలతో, బొకే, జ్ఞాపిక పూవులతో ఘనంగా దంపతులను సత్కరించి వారి గణ గుణాలను, సేవానిరతిని కొనియాడారు. అనంతరం పి.వి. రమణ మూర్తి పంపిణీ గావించిన మిఠాయిలు, పండ్లు, రాగిజావను అందరూ ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, వెంకట్, వెంకటేశ్వర్లు, రమా శేఖరం, దామోదర్ రెడ్డి, భీమి రెడ్డి, నల్లమోతు వెంకటేశ్వర్లు, కోటయ్య, సుదర్శన్, శ్రీరాములు, మల్లిఖార్జున్, మందా వెంకటేశ్వర్లు, కిరణ్మయి, రమా, సబితా, మాధవి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2,3,4 విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి




**విశ్వసేన వాయిస్, జూన్ 29, ఖమ్మం:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ఇరప రాజేష్ పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్. మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలుగా వస్తున్న నేటికీ ఒక్క రూపాయి కూడా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయలేదన్నారు. దీనివల్ల లక్షలాదిమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 8,000 కోట్ల రియంబర్స్ మెంట్ రావలసి ఉండగా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేకపోవడంతో వాటి మీదనే ఆధారపడిన చిన్న స్థాయి పీజీ బీఫార్మసీ ఇంజనీరింగ్ బి పి డి బీఈడీ డిగ్రీ కళాశాలలు మూసివేత వైపుగా వెళ్తున్నాయని, వాటి స్థానాల్లో నాన్ దోస్త్ కాలేజీల పేరిట కార్పొరేట్ కాలేజీలో వస్తున్నాయని అన్నారు. ఇది చాలా ప్రమాదకరమని ఇప్పటికే జూనియర్ కళాశాలలో కార్పొరేట్ల మయమయ్యాయని ఇక డిగ్రీ కాలేజీలు కూడా కార్పొరేట్ల చేతిలోకి వెళ్తే పేద విద్యార్థులు డిగ్రీ విద్య కూడా చదువుకోరని వాపోయారు. అందాల పోటీల పేరిట రాష్ట్ర సర్కార్ 300 కోట్లను ఖర్చు చేసిందని ఒకొక్క ప్లేటు భోజనానికి లక్ష రూపాయలు పెట్టి ప్రజాధనాన్ని మంచినీళ్లలాగా ఖర్చు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దే రియంబర్స్ మెంట్ ను విడుదల చేయకపోవడం దారుణం అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ కు విద్యార్థుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఒకపక్క స్కాలర్షిప్స్ రాక విద్యార్థులు ఇబ్బంది గురవుతుంటే మరోపక్క విద్యార్థుల బస్సు పాసు చార్జీలను 600 రూపాయలకు పెంచడం సరైనది కాదన్నారు. విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులను ఇవ్వాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రియంబర్స్ మెంట్ కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ బందుకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ బీఈడీ ఇంజనీరింగ్ బీఫార్మసీ ఐటిఐ యాజమాన్యాలు సహకరించాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, జిల్లా ఉపాధ్యక్షుడు చందు, జిల్లా కమిటీ సభ్యులు సాగర్ నాయకులు శిరీష, గాంధీ, ఉదయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.